


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 21 జనవరి 2025 11 పేజీలు

# వామ్మో చిరుత మళ్లీ సంచారం...!

- ముస్తఫా నగర్ శివారులో చిరుత సంచారం...
- చిరుత దాడిలో దూడ మృతి
- రైతుల ఆందోళన
- ప్రజలకు అవగాహన కల్పించిన ఎఫ్ఆర్ వో కల్పనా దేవి









**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ శివారులోని బట్టల చెరువు ప్రాంతంలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. పొలం దగ్గర కట్టేసిన గేదె దూడపై దాడి చేసి చంపింది. సమీప పొలాల్లో పాదముద్రల ఆధారంగా దాడికి పాల్పడిం ది చిరుతనే నని అటవీశాఖ అధికారులు ధ్రువీకరి ంచారు.సోమవారం ఉదయం ఈ ఘటన వెలుగు చూడడంతో సమీప ప్రాంత ప్రజలు రైతులు భయాందోళన చెందుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన రసమల్ల రాజు ఆదివారం సాయంత్రం పొలం దగ్గర గేదెలను (మిగతా 2లో)

# సర్వే పారదర్శకంగా చేపట్టాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య రామడుగు / కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం రామ డుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గోపాల్ రావు పేట గ్రామ శివారులో జరిగిన క్షేత్రస్థాయి సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రైతుభరోసా కింద కేవలం సాగు భూముల వివరా లనే నమోదు చేయాలన్నారు. నిర్మాణాలు ఉన్న స్థలాలు, కోళ్ల ఫామ్, రైస్ మిల్లులు లాంటి పరిశ్రమలు ఉన్న స్థలాల వివరాలు నమోదు చేయొద్దని వివరించారు. ఇందిరా ఆత్మీయ భరోసా పథకం కోసం 2023-24లో కనీసం 20 రోజులు ఉపాధి పని చేసిన భూమి లేని కూలీలనే ఎంపిక చేయాలన్నారు.ఇందిరమ్మ (మిగతా 2లో)



### సిరిసిల్ల నేతన్నకు

# ఇందిరా మహిళా శక్తి చీరల పథకం

## - టెస్కో జీఎం అశోక్ రావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నదని టెస్కో జీఎం అశోక్ రావు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫామ్ చీరల ఆర్డర్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సోమవారం అందజే శారు.ఈ సందర్భంగా టెస్కో జీఎం అశోక్ రావు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి చీరల పథ కంలో భాగంగా ముందుగా ఒక చీరల ఆర్డర్స్ దాదాపు (మిగతా 2లో)



# విద్యార్థుల భద్రతే మాకు ముఖ్యం





- రోడ్డు ప్రమాదాల నివారణలో అందరూ భాగస్వాములు కావాలి
- వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వాహనాలలో స్కూలుకు వెళ్లే చిన్నారు ల భద్రత ముఖ్యమని స్కూల్ వాహనాల డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలను నడిపి ప్రమాదాలను నివారించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల లో బాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ వాహనాల ఫిట్‌నెస్,స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించ డం జరిగిందని అన్నారు. చాలా రోడ్డు ప్రమాదాలలో వాహనాలను అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లలని స్కూల్ కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక ముందు చూసుకొన్నాకే వారిని దించాలి, పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. బస్ కి సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గివుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలని, (మిగతా 2లో)

### ఈ సంవత్సరం మార్చి నుంచి

# నైని బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తాం

- గత సంవత్సరం జూలై 24న జరిగిన చర్చలు ఫలించాయి
- విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు నైని బొగ్గు బ్లాక్ దగ్గరే 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్ నిర్మిస్తాం
- అవసరమైన స్థలాన్ని కేటాయించండి
- ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

2లో

**సూర్య, సెంటినరీ కాలనీ**



# వామ్మో చిరుత మళ్లీ సంచారం ...!

(మొదటి పేజీ తరువాయి)

కట్టేసి ఇంటికి వచ్చాడు. మరుసటి రోజు ఉదయాన్నే వెళ్లి చూడగా ఓ గేదె దూడ చనిపోయి ఉండడాన్ని గమనించి స్థానికులకు సమాచారం ఇచ్చాడు. దూడ కడుపు వెనుక భాగంలో జంతువులు దాడి చేసి తిన్నట్లు గమనించి వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారిని ఆర్ కల్పనా దేవి డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి బీట్ అధికారి రమేష్ లు ఆధారాలు సేకరించారు. దూడపై దాడి చేసిన ప్రదేశంతో పాటు పంట పొలాల్లో పాదముద్రలు గుర్తించారు. వీటి ఆధారంగా దాడికి పాల్పడింది చిరుతే అని అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. దీంతో అటవీ ప్రాంత పరిసర ప్రజలు రైతులు, ఆందోళనకు గురవుతున్నారు. ముస్తఫా నగర్ గ్రామంలో ప్రజలు రైతులకు అవగాహన కల్పించారు. పెద్దమ్మ అటవీ ప్రాంత పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ పరిసర ప్రాంతాలలో పశువులను రాత్రిపూట ఉంచరాదని రాత్రిపూట పంట పొలాల దగ్గరికి వెళ్లి రైతులు ఒంటరిగా వెళ్లకూడదని అటవీశాఖ అధికారులు సూచించారు.

**- గతంలో కూడా...**

గతేడాదిలో చిరుత పులి దాడిలో మూగజీవాలు మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. మండలంలోని గోరంటాల గ్రామంలో రెండు ఆవులపై చిరుత పులి దాడి చేసి చంపింది. దమ్మన్నపేటలో గేదెపై దాడి చేసిశరీరాన్ని ఘోరంగా చిదిమేసింది. మల్లు పల్లె గ్రామంలో మేకల మందపై దాడి చేసి రెండు మేకలను ఎత్తుకెళ్లింది. చిరుత పులి వరుస దాడులు చేయడంతో అటవీ ప్రాంత గ్రామాలు వణికిపోయాయి. మళ్లీ ముస్తఫా నగర్ లో గేదెపై చిరుత పులి దాడి చేయడంతో అడ్డవి ప్రాంత గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# ఈ సంవత్సరం మార్చి నుంచి నైని బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మాంఝీ తో డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఓ లేఖను ఆయనకు అందజేశారు. ఒరిస్సా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైనీ బొగ్గు గనిని స్థాపించేందుకు ఒడిస్సా సీఎం కార్యాలయం నుంచి అద్భుతమైన మద్దతు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు. గత సంవత్సరం జూలై 24న మీతో జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మర్చిపోలేను, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు. నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయాలి. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది, లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ పవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది, దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒరిస్సా సీఎంకు అందించిన లేఖలో తెలిపారు. 20వ ఈపిఎస్ (ఎలక్ట్రికల్ పవర్ సర్వే) నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్ కు భారీ డిమాండ్ ఉంటుంది. 1.5. 2024 న ఏంఓసి కార్యదర్శి రాసిన లేఖ ద్వారా గనులకు దగ్గరగా కొత్త థర్మల్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించాల్సిన అవసరం ఉంది. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్ ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృందం తో జరిగిన చర్చల్లో భాగంగా జరపాడ/తుకుడ%డ% హండప్ప/బనినాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవి, ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడం తోపాటు సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైనీ బొగ్గు గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ను స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నట్లు డిప్యూటీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు.

# సిరిసిల్ల నేతన్నకు ఇందిరా మహిళా శక్తి చీరల పథకం

(మొదటి పేజీ తరువాయి)

4.24 కోట్ల మీటర్లను అందజేశామని అన్నారు. ఈ చీరలను ఏప్రిల్ 30 వ తేదీలోగా సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లతో యారన్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీపడి స్వయం సమృద్ధి సాధించాలని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆర్డర్స్ తయారు చేసేలా యంత్రాలు ఆధునీకరించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రూ.500 కోట్ల బకాయిలు విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక, నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేలా సిద్ధం కావాలని, స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65. 67 లక్షల మీటర్ల ఆర్డర్స్ ఇచ్చామని వెల్లడించా రు. ఆర్డర్స్ అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ సెక్రటరీలకు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్, టెస్కో ఏడీ సందీప్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పారదర్శకంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ల కోసం అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, చొప్పదండి ఎడిపి ప్రియదర్శిని, తహసీల్దార్ రామలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఏపో త్రివేదిక తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భద్రతే మాకు ముఖ్యం.

(మొదటి పేజీ తరువాయి)

బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్, వైపర్స్ పనిచేస్తున్నాయో లేదో చెక్ చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమతమ పిల్లలని స్కూల్స్ కి బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్ , ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు స్కూల్ వాహనాల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ప్రమాణాలు పాటిస్తున్నారు లేదా అని స్వయంగా పరిశీలించి పాటించని వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్ ఐ వేణు, ఎస్సైలు సుధాకర్, మల్లేశం, గీత, రవాణా శాఖ అధికారులు, స్కూల్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, పోలీస్ సిబ్బంది, స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై సమీక్షా సమావేశం

**సూర్య, ఇల్లందకుంట**



రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమా వేశాన్ని మండల ఎంపీడీవో పుల్లయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈనెల 21,22,23 తేదీలలో మండలంలోని 18 గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలకు ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈనెల 21న భోగంపాడు, బూజు నూరు , కనపర్తి, లక్ష్మాజిపల్లి ,పాతర్లపల్లి, రాచపల్లి ,టేకుర్తి వాగొడ్డ రామన్న పల్లి, 22న చిన్న కోమటిపల్లి, ఇల్లందకుంట ,మల్లన్నపల్లి, మల్యా ల, సీతంపేట, సిరిసేడు, వంతడుపుల, 23న గడ్డివానిపల్లి ,మర్రివానిపల్లి ,శ్రీరాములపల్లి గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తారన్నారు. ఈ గ్రామ సభల్లో ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లకు సంబంధించిన నిజమైన లబ్ధిదారు లను ఎంపిక చేసి తుది జాబితాను అందించవలసిందిగా ఎంపీ డీవో కోరారు. గ్రామ సభల్లో ఆమోదించబడిన ఈ తుది జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందని, కలెక్టర్ ఆమోదించిన తర్వాత జనవరి 26 నుండి పథకాల అమలు మొదలవుతుందని అన్నారు. కావున లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, తహసిల్దార్ రాణి, ఎంపీఓ రాజేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, రూరల్ వాటర్ సప్లై ఏఈ దివ్య, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## మమతకు నివాళులు అర్పించిన మాజీ జెడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటనరీ కాలనీ లో టిబిజికెఎస్ నాయకులు మాదారపు కేశవరావును సోమవారం మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ఆయన కూతురు మమత మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## పట్టణ అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి

**- మున్సిపల్ చైర్మన్ మోర హన్మన్లు**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ అభివృద్ధి కోసం కలిసి కట్టుగా కృషి చేయడం జరుగుతు ఒదని మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాల యంలో సాధారణ మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ వార్డులలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. పలు వార్డులలో నెలకొన్న డ్రైనేజీ,పారిశుధ్య పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సభ్యులు కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద నిధులు మంజూరు అయ్యాయని,ఇట్టి పనులను త్వరిత గతిన పూర్తి చేస్తామని,స్థల సేకరణ చేయడం జరుగుతు ఒదని తెలిపారు. నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని,అలాగే 20 అంశాలతో కూడిన ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగ్ర రమాదేవి,కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,కాంతారావు,మహేష్ గౌడ్,మహేందర్, సునీత,అన్వర్ బేగం,అనురాధ,సువర్ణ,దివ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ ఇంజనీర్ ప్రసాద్,మేనేజర్ వెంకటి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు' పోలీస్ అక్క' అవగాహన కార్యక్రమం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మండల ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది పోలీస్ అక్క ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్రోగ్రాంలో విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఫోక్సో యాక్ట్ సైబర్ క్రైమ్ షీ టీం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

## సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ రాబోతుంది. సోమవారం గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ పరిశీలించారు. సుల్తానాబాద్ గ్రంథాలయానికి నిధులు కేటాయించి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, స్త్రీ పురుషులకు వేర్వేరు రీడింగ్ రూములు, నూతన ఫర్నిచర్ తో పాటు గ్రంథాలయ ఆవరణలో ముందు భాగంలో రేకుల షెడ్డు నిర్మాణం తదితర వాటిని ఏర్పాటు చేసేందుకు సంబంధిత వారిని పిలిచి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రంథాలయాల్లో విజ్ఞాన బుక్ లతోపాటు గ్రూప్స్ కు సంబంధించిన పుస్తకాలను అందుబా టులో ఉంచడం జరిగిందని అన్నయ్య గౌడ్ తెలిపారు నిరుద్యోగులు ,యువకులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సందర్శించి వాటిని వినియోగించుకోవాలని చైర్మన్ సూచించారు. అయిన వెంట కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

## - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 26న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణ లోని పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్,డయాస్‌లను,పోలీస్, రెవెన్యూ,మున్సిపల్ కార్యాలయాలను అధికారులు పూల అలంకరణ తో సిద్ధం చేయాలని అన్నారు.వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు,జిల్లా అధికారులకు,స్వాతంత్ర్య సమరయోధుల కు,ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని సిరిసిల్ల రెవెన్యూ డివిజనల్ అధికారిని, సిరిసిల్ల తహశీల్దార్‌ను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లను, ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా,వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు.ఈ వేడుకల్లో జాతీయ భావం పెంపొందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి.ఈ.ఓ.ఆదేశించారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను ప్రధానం చేయుటకు ఇంతవరకు ప్రశంస పత్రములు పొందని ఉత్తమ సేవలందించి న ఉద్యోగులను ఎంపిక చేసి జనవరి 24 లోగా ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య,సిరిసిల్ల ఆర్డిఓ వెంకట రెడ్డి, డి.పి.ఆర్.ఓ.వి.శ్రీధర్,కమిషనర్ లావణ్య, డీఈవో జగన్మోహన్ రెడ్డి,సిరిసిల్ల తహసీల్దార్ ఉమారాణి, కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి, ఏ.డి. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్ సాగర్, ఏఆర్.ఆర్.ఐ. లు మధుకర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్ష అన్నదాన సత్రంకు రూ.1,01,116 విరాళం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని శివదీక్ష అన్నదాన సత్రం ను సోమవారం హన్మకొండ వాగ్దేవి కళాశాలల అధినేత దేవేందర్ రెడ్డి దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా సత్రంలో శాశ్వత అన్నదానం కొరకు రూ. 1,01, 116/- భారీ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్రం అదనపు భవన నిర్మాణానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం అన్నదాన సత్రంకు భారీ విరాళం అందజేసిన దేవేందర్ రెడ్డి దంపతులకు సత్రం కోశాధికారి రాపెల్లి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, కార్యదర్శి రమణయ్యలు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించి గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలి

**- సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్ల రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యానగర్ బైపాస్‌లో ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైస్వాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లను అతికించారు.అనంతరం సీట్ బెల్ట్ పెట్టుకున డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లకు గిఫ్టులను అందించారు.సీట్ బెల్ట్ పెట్టుకొన వారికి పూలను అందించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాధికా జైస్వాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి గమ్యాన్ని సురక్షితంగా చేరాలని కోరారు.అతి జాగ్రత్తగా వాహనం నడపడం వల్ల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌పి లక్ష్మణ్,ఎంవిఐ వంశీధర్,ఏఎంవిఐ రజనీ దేవి తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ ఉద్యోగులపై పనిభారం

**- బీఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి**

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆల యం నుండి డిప్యుటేషన్‌పై వెళ్లిన ఉద్యో గులను తిరిగి ఆలయానికి బదిలీ చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉద్యోగులు డిప్యుటేషన్‌పై వెళ్లడంతో దేవస్థానంలో సిబ్బంది కొరత ఏర్పడి, భక్తులకు తీవ్రమైన అసౌకర్యము కలుగుతుందన్నారు. అయినప్పటికీ దేవాలయ శాఖ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం శోచనీయం అన్నారు. రాజన్న ఆలయంలో యాదగిరిగుట్ట నుండి బదిలీ వచ్చిన ఏఈఓ రమేష్ బాబు, పర్యవేక్షకులు శ్రీలత, రాజన్ బాబులు మళ్లీ ఇతర కారణాల వలన యాదాద్రి ఆలయానికి డిప్యూటేషన్ బదిలీ చేయించుకొని, అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారని, ఇంకా మరికొందరు ఉద్యోగులు డిప్యూటేషన్ పద్ధతిన ఇతరత్రా ఆలయాల్లో పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో సిబ్బంది కొరతతో తోటి ఉద్యోగులపై పని భారం పడుతుందని, దీంతో భక్తులకు మెరుగైన సేవ చేయలేని పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. మహా శివరాత్రి సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖను త్వరితమే డిప్యూటేషన్ రద్దు పరచి రాజన్న ఆలయానికి బదిలీ చేసి భక్తులకు నాణ్యమైన సేవ అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు

**- ఎస్సై పృథ్వీధర్ గౌడ్**

**సూర్య బోయినపల్లి**



ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలో మీ ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్లో విద్యార్థులకు రోడ్డు భద్రత వాలోత్సవా లపై అవగాహన కల్పించారు అనంతరం విద్యానికేతన్ హై స్కూల్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఎస్సై పృథ్వీధర్ గౌడ్ మాట్లాడుతూ మైనర్ బాల బాలికలు వాహనాలు నడపకూడదని ఒకవేళ నడిపితే వారి తల్లిదండ్రులపై సైతం కేసు నమోదు చేయబడతాయని అన్నారు .అలాగే ప్రతీ ఒక్క వాహన దారుడు రహదారి భద్రత మీద అవగాహన కలిగి ఉండాలి అని, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని, రాంగ్ రూట్‌లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదు అని, రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారనిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోతి రామ్ నాయక్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల 2001-02 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల జ్ఞాపకాలను విద్యార్థులందరూ నెమరువేసుకున్నారు. ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. అనంతరం విద్య నేర్పిన గురువులను గౌరవప్రదంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములవాడ అర్బన్ ఎంఈఓ బన్నాజీ, ఇంచార్జ్ హెచ్ఎం కృష్ణ, వేములవాడ రూరల్ ఎంఈఓ కిషన్, అప్పటి హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు ఈశ్వరమ్మ, అరుణ, ప్రేమలత, జయశ్రీ, శివరంజని, విజయ్ కుమారి, పవన్ కుమార్, బాలకృష్ణ, మల్లయ్య, సత్య ప్రసాద్, అటెండర్ బాల్ నర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పోలీస్ అక్క ప్రోగ్రాం

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు బోయినపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి ప్రభుత్వ పాఠశాల యందు మహిళా పోలీస్ పింకిల్ యాదవ్ ద్వారా పోలీస్ అక్క ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి ప్రోగ్రాంలో విద్యార్థి విద్యార్థులకు సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ పైన అవగాహన కల్పించారు. 100 డయాల్ ప్రాధాన్యతను వివరించారు. ఆకతాయిలు ఏడిపిస్తే షీ టీం నెంబర్ 8712656425కి ఫోన్ చేయాలని తెలిపారు. ఈ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి**

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో హన్మాజిపేట హైస్కూల్ విద్యార్థులతో సోమవారం రహదారి భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత అవగాహన ఇప్పటి నుండి కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్‌లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని సూచించారు. మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపవద్దన్నారు. వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లి తండ్రులు కూడా చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల ఎం ఎంఈవో కిషన్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లైంగికంగా వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**- రిమాండ్‌కి తరలింపు - ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్**

**సూర్య ఇల్లంతకుంట.**

మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన వివాహితను బోయినపల్లి మండలంలోని కోదురుపాక గ్రామానికి చెందిన కతేరపాక దిలీప్ అనే వ్యక్తి లైంగికంగా వేధిస్తున్నాడని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. దిలీప్ వివాహితను వెంబడించుచు భయపెడుతున్నాడని, గత రెండు వారల క్రితం నుండీ తప్పించుకొని తిరుగుతూ ఉండగా సోమవారం పట్టుకొని రిమాండ్ తరలించినట్లు తెలిపారు.దిలీప్‌పై బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో,వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు అయివున్నట్లు తెలిపారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

**సూర్య ఇల్లంతకుంట.**

మండలంలోని వల్లంపట్ల గ్రామ శివారులో రెండు వారల క్రితం వల్లంపట్లకి చెందిన పాత అరుణ్ కుమార్ అనే వ్యక్తి పిడిఎస్ రైస్‌ను అక్రమంగా ప్రజల నుండి కొనుగోలు చేస్తూ పట్టుబడగా 1.5 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపర్చుకొని కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## బాంబు, డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో సోమవారం బాంబు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల నేపథ్యంలో ఆలయ, భక్తుల భద్రత దృష్ట్యా బాంబు, డాగ్ స్క్వాడ్ టీం తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

# జగిత్యాలను అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందువరుసలో ఉంచుతా

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందువరుసలో ఉంచుతా అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని 14 వార్డు లో 60 లక్షలతో,15వ వార్డులో 20 లక్షలతో, 31వార్డులలో 20 లక్షల నిధులతో మొత్తంగా 1 కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, 14వ వార్డులో ఎస్సి కమ్యూనిటీ హాల్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం లో పజలకు అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనబడుతుందన్నారు.పట్టణంలో ఎక్కడ చూసినా 70 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. పోచమ్మవాడకు వాటర్ ట్యాంక్ కూడా మంజూరు అయిందని,



పనుల ప్రారంభానికి అధికారులు చోరవ తీసుకోవాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖానాలు మంజూరు అయ్యాయన్నారు. ఎస్సీ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో 240 సీట్లు అందుబాటులోకి తీసుకోచ్చా, జగిత్యాలలో రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటి ఎస్సీ స్టడీ సర్కిల్ బీట్ బజార్లో ఏర్పాటు చేశామన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రశ్నించడం కాదని ప్రజలకు పని చేయడం ముఖ్యం అని అన్నారు.బీద మధ్యతరగతి అర్హులైన ప్రజలకు డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తా, రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అసత్య ఆరోపణలు నమ్మవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు కూతురు పద్మ (శేఖర్),తోట మల్లీకార్జున్, ఆజార్,బాలె శంకర్,ఎ ఈ శరణ్,కౌన్సిలర్ లు నాయకులు,ఆయా వార్డు ప్రజలు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

## - పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య- కోరుట్ల**

జనవరి కేంద్రప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం పదవీ విరమణ చేసిన ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని,పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండల శాఖల పెన్షనర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు కోరుట్ల డివిజన్ ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సమావేశమయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ లకు పెన్షనర్లు పోస్ట్ కార్డులపై వినతులు రాసి ఆ కార్డులను ప్రదర్శిస్తూ ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని ప్రధాన మంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు. ఆ తర్వాత పెన్షనర్స్ అందరూ పోస్ట్ అఫీసుకు వెళ్లి పోస్టల్ డబ్బాలో



పోస్ట్ కార్డులు వేశారు. 2025-2026 కేంద్ర బడ్జెట్ 2025 ఫిబ్రవరి 1 న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టనున్న దృష్ట్యా,కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రవేశ పెట్టనున్న దృష్ట్యా ప్రత్యేకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లకు పోస్టుద్వారా పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని వినతులు పోస్టు కార్డులపై రాసి పోస్ట్ అఫిసు వద్ద ఉన్న పోస్టల్ డబ్బాలో వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గత ఎనిమిది ఏళ్లుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 35 ఏళ్లుగా ప్రభుత్వంకు,ప్రజలకు సేవలందించిన పెన్షనర్స్ కు ఇచ్చే గౌరవభృతి పై ఆదాయపు పన్ను వసూలు చేయడం సరికాదన్నారు. ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టనున్న కొత్త ఆదాయపు పన్ను చట్టము, 2025-2026 కేంద్ర బడ్జెట్ లో పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు వెల్మల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటెడి రాజ్ మోహన్, కోశాధికారి నల్లాల లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, నాయకులు చిలుక గంగారాం, టి.స్వామి, రాజేశ్వర్, లక్ష్మి కాంతం, మల్కయ్య, గోపాల్, శ్రీరాములు, సాబితలీ, నారాయణ, కోరుట్ల, మేడిపల్లి, కథలపూర్ మండలాల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చెరువులు నింపేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రైతుల వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని చింతల చెరువు,లక్ష్మి సాగర్ చెరువుల్లో నీరు అడుగంటిందని, ఎస్ ఆర్ ఎస్ పి నీటితో చెరువులు నింపాలని కోరుతూ ఇటిక్యాల గ్రామ రైతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నీటి పారుదల శాఖ జిల్లా అధికారులు నారాయణ రెడ్డి, భాస్కర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామ రైతుల సాగుకు ఆధారమైన చింతల చెరువు,లక్ష్మి సాగర్ చెరువుల్లో నీరు అడుగంటడంతో ఇటు వ్యవసాయానికి సాగు నీరు అందకపోవడంతో పాటు, భూగర్భ జలాలు తగ్గిపోయి,నీటి ఎద్దడితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,డి-49, డి-50 తూముల ద్వారా చెరువులు నింపేందుకు నీటిని విడుదల చేయాలని అధికారులకు సూచించారు.దీంతోపాటు రెండు చెరువులు నింపే కాలువ మత్తడి తెగిపోవడంతో, నీటిని మళ్లించేందుకు రైతులు తాత్కాలికంగా ఇసుక సంచులు అడ్డుగా వేసి,చెరువులు నింపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని,మల్యాల మత్తడికి శాశ్వత మరమత్తులు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.తమ సమస్య పరిష్కరించేందుకు తక్షణమే స్పందించి,అధికారులతో మాట్లాడి, చెరువులు నింపేందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఇటిక్యాల రైతులు ఏలేటి జలంధర్ రెడ్డి,కొక్కెర చంద్రశేఖర్,అంతడుపుల లక్ష్మణ్,ఏలేటి రాజారెడ్డి,సోమ సాగర్ రెడ్డి,రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక గ్రామపంచాయతి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామ ప్రజలు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్‌లో సోమవారం కలిశారు. తిమ్మాపూర్ గ్రామం రఘు రాముల కోట గ్రామం రెండు ఒక గ్రామ పంచాయతీగా ఉన్నాయని తిమ్మాపూర్ గ్రామంలో 600 వరకు ఒక ఎస్సీ జనాభా మాత్రమే ఉందని ప్రజల ఆకాంక్ష మేరకు తిమ్మాపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.

## 2 లక్షల 50 వేల ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన మారంపల్లి హర్షిత కడు పులో ఇన్ఫెక్షన్‌తో బాధపడు తూ చికిత్స చేసుకొనే ఆర్థిక పరిస్తితి లేక ఇబ్బంది పడుతూ ఉండగా స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే చొరవతో సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయలు విలువగల ఎల్ఓసిని సోమ వారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేశారు. వారి వెంట నాయకులు దుమాల రాజకుమార్, పేట భాస్కర్,దూడ వెంకటేశ్, రాజేశం, పవన్, ఎల్ శెట్టి గంగారెడ్డి నాయకులు ఉన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్న కళాకారుడు నటరాజ్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన జానపద కళాకారుడు డాక్టర్ బోధనపు నటరాజ్ సుభాష్ చంద్రబోస్ జాతీయ ఐకాన్ అవార్డును మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నాడు. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారి అయిదవ వార్షిక మహోత్సవ సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది.నటరాజ్ ఇరవై నాలుగు సంవత్సరాలుగా సామాజిక,ఉద్యమ, జానపద గేయ కళాకారుడిగా రాణిస్తున్నందుకు నటరాజ్ కు ఈ అవార్డును అందించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సరోజనమ్మ తెలిపారు.అవార్డు అందుకున్న నటరాజ్‌ని పలువురు కళాకారులు, కళాభిమానులు అభినందించారు.

## ఎమ్మెల్సీని మజాపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనతడుపుల అంజయ్య

**సూర్య కోరుట్ల రూరల్**



జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కల్లూరు వచ్చిన సందర్భంగా ఆయనని మర్యాద పూర్వకంగా కలిసిన టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్యఎస్సీ వర్గీకరణ విషయములో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాక్షాత్తు అసెంబ్లీ లో ప్రకటన చేసిన దరిమిలా ఇంతవరకు స్పష్టమైన వర్గీకరణ కొరకు ప్రకటన రావడంలేదని, అనుభవజ్ఞులు మంత్రిగా సీనియర్ శాసనసభ్యులుగా ఇప్పుడు ఎమ్మెల్సీగా సేవలందిస్తున్న మీకు మా మాదిగ సమాజం గురించి క్షేత్రస్థాయిలో తెలుసునని దయచేసి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటనతో ఎంతో ఆశతో ఎదురు చూసిన మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కోరినట్లు రాష్ట్ర టిఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వనతడుపుల అంజయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సాధ్యమైనంతవరకు ఆది స్థానం దృష్టికి తీసుకెళ్తానని వర్గీకరణ కావడానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. తప్పకుండా మేము కూడా వర్గీకరణ కావాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**సూర్య, రాయికల్**



మతోన్మాదంతో ఇటీవల తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై జరిగిన దాడిని ఖండిస్తూ రాయికల్ మండలంలోని మైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయునిపై దాడి చేసిన ఆగంతకులపై కేసు నమోదు చేసి,చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు వేముల మధు,కలువకోట కార్తీక్, వేముగంటి గిరిధర్,రాపర్తి నర్సయ్య,సిద్దె గంగరాజం, కొండూరి రజనికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలి..

**- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లను వారి విద్యార్హతలను బట్టి పెర్మనెంట్ ఉద్యోగుల కమర్షియల్ చేయాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఎస్ఈ కార్యాలయం వద్ద ఆర్టిజన్లు చేపట్టిన దీక్షకు సోమవారం గుజ్జుల సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే శాఖ ఉద్యోగులకు వేరువేరుగా సర్వీసు రూల్సు పెట్టి, ఆర్టిజన్లకు అన్యాయం చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. సంస్థలు రెండు రకాల నిబంధనలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. పర్మనెంటు ఉద్యోగులకు సౌకర్యాలు, హక్కులు, ప్రమోషన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తున్నారనన్న ఆయన ఆర్టిజన్స్ విషయంలో ఆ రూల్సు ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆర్టిజన్స్ అందరినీ కన్వర్షన్ చేసి వారి విద్య అర్హతకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన వాగ్ధానాన్ని నిలుపుకోవాలని డిమాండ్. ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమానికి అండగా ఉంటామని గుజ్జుల స్పష్టం చేశారు. ఈ దీక్షలో టివిఏసి జాక్ చైర్మన్ మల్లారి కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, కో కన్వీనర్లు రఘు, సందీప్, కొశాధికారి దేవేందర్, రవి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, శరత్, రాజబాబు, సుమన్, నరసన్న, రాజేందర్, శేఖర్, యూసుఫ్, శ్రీకాంత్, నరేష్, కుమార్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## మాదారపు మమత చూపు సజీవం

**- నేత్రదానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మాదారపు మమత చూపు సజీవమని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీ లోని ఎస్టి2-977 క్వార్టర్‌లో నివాసం ఉంటున్న మాదారపు కేశవరావు-కమల పెద్ద కూతురు మమత (35) సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది. అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్స్ మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి నేత్రదానంపై కుటుంబానికి అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు నేత్ర దానానికి ఒప్పుకోవడం జరిగింది. వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తిలకు సమాచారం అందించగా వెంటనే కరీంనగర్ నుండి టెక్నీషియన్ గాజుల సతీష్ పంపించగా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యుల సహకారంతో నేత్రాలను సేకరించి హైదరాబాదులోని ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్‌కి పంపించడం జరిగింది. ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించిన మమత తల్లి దండ్రులు కేశవరావు-కమల మరియు కుటుంబ సభ్యులకు, వారి బంధు మిత్రులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాశయ ఫౌండేషన్ తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మృతురాలికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, అల్లంకి రామారావు, డైరెక్టర్ మధుకర్ రెడ్డి యాదవ్, సదాశయ ఫౌండేషన్ ఆర్గనైజేషన్ కొండ సమ్మయ్య, బోయినపల్లి శ్రీకాంత్ రావు, గౌడ సత్యం, కొదటి రాము,రాజ శేఖర్ రెడ్డి, ప్రకాష్ రావు, భీం రావ్, సురేందర్ రావు,అంజలి రెడ్డి, పాపేశ్వర్ రావు, కాపురబోయిన భాస్కర్, ఆనందం,పాషా,శ్రీనివాస్ రెడ్డి,సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టెండర్‌లో పెనాల్టీ సిస్టంను రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్టులో సి-గ్రూప్ మ్యాన్ పవర్ కాంట్రాక్ట్ టెండర్ లో పెనాల్టీ సిస్టంను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న సోమవారం సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీహరికి వినతి పత్రం అందచేశారు. పెనాల్టీ క్లాస్ వల్ల కాంట్రాక్టు కార్మికులు రోడ్డున పడ్డారని, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుడు ఒక్కరోజు పనికి రాకపోతే కార్మికుడు పనిచేసిన వేతనం నుంచి రోజుకు 720 రూపాయలు రికవరీ అవుతున్నదని, ఇట్టి డబ్బులు ముందుగా కాంట్రాక్టర్ బిల్లుల నుంచి రికవరీ చేయబడుతున్నాయని, దీనివల్ల కాంట్రాక్టర్ మరియు కార్మికుడు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతున్నదని తెలిపారు. ఆర్జీ-3 ఓసిపి-2 సి గ్రూప్ మ్యాన్ పవర్ టెండర్ కాలపరిమితి 04డిసెంబర్2024న ముగిసిందని, మళ్లీ తిరిగి టెండర్ యాజమాన్యం కాల్ ఫర్ చేస్తే ఏ కాంట్రాక్టర్ కూడా టెండర్ వేయుటకు ముందుకు రావడం లేదని తెలిపారు. దీనివల్ల ఇక్కడ రోజుకు 20 మంది పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, ఏడుగురు రిలీవర్స్ తో కలిపి మొత్తం 27 మంది కార్మికులు నెల 15 రోజులుగా పని లేక ఇంటి వద్ద ఉండటం జరుగుతున్నదని తెలిపారు. కాబట్టి యాజమాన్యం ఈ యొక్క క్లాసును రద్దు చేసి టెండర్ పిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మరియు రాష్ట్ర నాయకులు పులిపాక రమేష్ కార్మికులు ఏం.ఓదేలు, ఎన్.శ్రీనివాస్, కే.మల్లయ్య, ఎన్.సంపత్, టి.రవితేజ, కే.సది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు,లక్ష గొంతుల సదస్సు సన్నాహక సమావేశం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



లక్ష డప్పులు, లక్ష గొంతులతో హైదరాబాదులో నిర్వహించే సదస్సు కోసం సన్నాహక సమావేశాన్ని పెద్దపల్లిలో ఈనెల 22న నిర్వహించనున్నట్లు ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, జిల్లా అధ్యక్షులు మంథని చందు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని జిల్లాలోని ప్రతి గ్రామం నుండి డప్పులతో మాదిగలు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ అంబాల నరేష్, జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్, తాండ్ర శ్రీనివాస్ ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి కల్వల మల్లేష్, మండల కో ఇంచార్జీ అరికిళ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల గనిలో కాంట్రాక్టు పనులను త్వరగా ప్రారంభించాలి

**- ఏపీఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల ప్రాజెక్ట్ గనిలో కాంట్రాక్టు పనులను త్వరగా ప్రారంభించాలని వెన్సర్ కంపెనీ ప్రతినిధులకు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సూచించారు.సోమవారం జీఎం కార్యాలయం నందు వెన్సర్ కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గని లోని వివిధ పనులకు వెన్సర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం ఏప్రిల్‌లోపు పనులను చేపట్టాలని, అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, వెన్సర్ కంపెనీ ప్రతినిధులు కరుణాకర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఏటీసి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఐటిఐలో 6 అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులను ప్రవేశపెట్టగా ఇందు కోసం పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న భవనాన్ని సోమవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ నెలాఖరిలోపు భవన నిర్మాణాన్ని పూర్తిచేసి పరికరాలు అమర్చేందుకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే 25 రోజులలో సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు.చివరి దశలో ఉన్న భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి సభకు కళాకారులు తరలి రావాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కొరకై ఈనెల 22న పెద్దపల్లిలో నిర్వహించబోయే సన్నాక సభకు ఎమ్మార్పీఎస్ కళాకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని లక్ష డబ్బులు వేయి గొంతుకల కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు బుర్ల తిరుపతి కోరారు. సోమవారం మండల కేంద్రంలో భూర్ల తిరుపతి విలేకరులతో మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కొరకై ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభకు ఏర్పాట్లు భాగంగా ఈ నెల 22 తేదీన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సన్నాక సభకు పెద్దపల్లిలోని అమర్ చందు కళ్యాణ మండపంనికి వస్తున్నారని మండలంలోని ఎమ్మార్పీఎస్ కళాకారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రతి ఒక్కరు డప్పులతో పెద్దపల్లి కి తరలి వెళ్లి సన్నాక సభను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష డబ్బులు-వెయ్యి గొంతుకల జిల్లా ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్య, ఉపాధ్యక్షులు అంబాల సతీష్, ప్రచార కార్యదర్శి మొగిలి తిరుపతి, సహాయ కార్యదర్శి స్వామి, కార్యవర్గ సభ్యులు రజక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**





రోడ్ భద్రత మాసోత్సవాల్లో బాగంగా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లిలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లా డుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల న్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జాహెద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు త్రాగునీటి సరఫరా నిలిపివేత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అంతర్గంలోని ముర్ముర్రు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద పైప్లైన్ నిర్వహణ పనుల నేపథ్యంలో మంగళవారం జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, ఓదెలా, ఎలిగేడు మండలాలతో పాటు పాలకుర్తి మండలంలోని కొన్ని గ్రామాలకు త్రాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ పూర్ణచందర్ తెలిపారు. ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# టీఎన్జీవోల సంఘు కరీంనగర్ జిల్లా డైరీ 2025 ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంతో పాటు టీఎన్జీవోల సంఘం 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఎఎస్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రఫూల్ దేశాయి, ఎసి ఎండోమెంట్స్ సుప్రియా, టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ, ఇతర రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆరంభించడం జరిగింది. అదేవిధంగా వేద పండితుల ఆశీర్వచనంతో డోలు సన్నాయి భాజాలతో డప్పు చప్పులతో ముఖ్య అతిథులను ఎదురుకోవడం జరిగింది అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా 2025 డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలపై సానుకూలంగా స్పందించి తదనుగుణంగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి కార్యాచరణ రూపొందించి సరైన సమయంలో ప్రభుత్వాన్ని కోరి అట్టి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, జిల్లా మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా డైరీ ఆవిష్కరణకు విచ్చేసినటువంటి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి టీఎన్జీవోల సంఘం జిల్లా నాయకులు పట్టణ సంఘం నాయకులు డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు పెన్షన్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. కార్యక్ర మంలో టీఎన్జీవోల రాష్ట్ర నాయకులు సత్యనారా యణ గౌడ్, వెంకటేశ్వర్లు, కట్కూరి నాగుల నరసింహ స్వామి, శ్రీకాంత్, రాగి శ్రీనివాస్, హరికృష్ణ, ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, కార్యదర్శి సుమంత్ రావు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షులు ఓలు కిషన్, కార్యదర్శి నాగరాజు, రామస్వామి, శంకర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్, కార్యదర్శి సత్యనారాయణ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్, కార్యదర్శి అమరేందర్ రేడ్డి, కామ సతీష్, గిరిధర్ రావు, శంకర్,మహిళ నాయకులు శారద, సునీత, హరిప్రియ, లత, సరిత, పెన్షనర్ల సంఘం నాయకులు కేశవరెడ్డి, గాజుల నరసయ్య, ఎలదాసరి లింగయ్య, రమేష్ గౌడ్, గోవిందపతి, శ్రీనివాస, పత్తెం శ్రీనివాస్, కరుణాకర్, కమలాకర్, అజయ్, నారాయణా తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ - 2025 అవార్డు అందుకున్న మండల వాసులు

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షు లు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాసులు సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ - 2025 అవార్డుకు ఎన్నికయ్యారు. తాము అమ్మ ఫౌండేషన్ ద్వారా, వారి రచయితలు, పాటల ద్వారా సమాజానికి చేస్తున్న సేవలు గుర్తించిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారు వారి ఐదవ వార్షికోత్సవం, సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలోని ఆడిటోరియం లో మాజీ మంత్రి డా.వి.శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్య క్షురాలు డా. ఎస్ సరోజనమ్మ చేతుల మీదుగా ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న మాట్లాడుతూ మేము చేస్తున్న సేవలకు మమ్మల్ని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసి, మాకు సావిత్రి బాయి పూలే జాతీయ ఐకాన్ - 2025 అవార్డును ప్రధానం చేసిన డా. ఎస్.సరోజనమ్మకి కృతజ్ఞతలు తెలిపారు.

## కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించిన సహస్రను అభినందించిన ప్రసన్న హారిక్రిష్ణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



16 ఏళ్లకే ఆఫ్రికా ఖండంలోని 18,885 అడుగుల కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించి తొలిసారిగా కరీంనగర్ కు విచ్చేసిన పెద్దపల్లి జిల్లా, గర్రెపల్లి కి చెందిన పసెడ్ల సహస్రను గ్రాడ్యుయేట్ ఏంఎల్సి అభ్యర్థి ప్రసన్న హారిక్రిష్ణ హృదయ పూర్వకంగా అభినందిం చినారు.ఈ సందర్భంగా హరిక్రిష్ణ మాట్లాడుతూ సహస్ర 16ఏళ్ల వయస్సు లోనే ఇలాంటి గొప్ప సాహసం చేయడం అభినం దనీయం, ఆమె మనో ధైర్యం చాల గొప్పది, మన తెలంగాణకు పేరు తీసు కురావడం గర్వకారణం, సహస్ర గొప్ప విజయం సాధించడంలో ఆమె తల్లిదండ్రుల, ఆమె కోచ్ ఇచ్చిన ప్రోత్సహం కూడా చాల ప్రశంసనీయం అని కొనియాడారు. అదేవిధంగా వచ్చే నెలలో ఆస్ట్రేలియా ఖండంలోని కోసియాస్కో పర్వతాన్ని అదిరోహించడానికి వెళ్లనున్న సహస్రకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహస్ర తల్లి, దండ్రులు పసెడ్ల రాజు, పసెడ్ల జయ, గర్రేపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్,బోగ రమేష్,కోచ్ శివరామకృష్ణ,ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలోని ఏకశిల హైస్కూల్‌లో సోమవారం విద్యార్థులకు, వ్యాన్ డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు విద్యార్థులకు తెలిసి ఉండాలని అన్నారు. దానివల్ల వారు వివిధ సందర్భాల్లో బయటకు వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. మైనర్లు వాహనాలను నడపరాదని, వారికి తల్లిదండ్రులు కూడా వాహనాలను ఇవ్వరాదని అన్నారు. వ్యాను డ్రైవర్లు సరైన నియమ, నిబంధనలు పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదం వల్ల ఇరు వర్గాల వారు నష్టపోతారని, కుటుంబాలు దిక్కులేనివి అవుతాయని అన్నారు. ఏ మాత్రం రూల్స్ అతిక్రమించి డ్రైవ్ చేసిన డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయటంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని, బాధ్యతయుతంగా డ్రైవ్ చేయాలని ఆయన కోరారు.ప్రతి వాహనదారుడు వాహనాన్ని అతివేగంగా నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, వాహనాలను ఓవర్ టేక్ చేసే ముందు ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్, కార్లు నడిపే సమయంలో సీట్ బెల్ట్ ను తప్పకుండా ఉపయోగించాలని ఆయన అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుల్ నాగరాజు, హెూంగార్డ్ గుర్రం శ్రీకాంత్ గౌడ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో హుజురాబాద్ కు చెందిన నిరుపేద వైశ్యుడు మాడ మహేందర్ మృతి చెందగా ఆయన కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం సోమవారం 1.18 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబ పరిస్థితిని గమనించిన ఆర్యవైశ్య సంఘం విరాళాలు సేకరించి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు గందె శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు సుద్దాల హరిశంకర్, కార్యదర్శి శంకర్, కోశాధికారి రేణికుంట్ల సురేష్, ఉపాధ్యక్షులు పాల కృష్ణమూర్తి, చందా విద్యాసాగర్, భూపతి లచ్చన్న, ఐత సురేందర్, అప్పన రమేష్, చందా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వం చేపడుతున్న నాలుగు పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వ్యవసాయ అధికారులతో క్యాంపు కార్యాలయం నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించాలని అన్నారు. గ్రామ సభల్లో ప్రజలకు తాగునీరు, టెంట్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రజలందరూ హాజరయ్యేందుకు అనువైన చోట సభ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ గ్రామంలో, ఏ సమయంలో, ఎక్కడ గ్రామ సభ నిర్వహిస్తున్నామో ప్రజలకు తెలిసేలా గ్రామంలో టామ్ టామ్ చేయించాలని అన్నారు.గ్రామాలకు టీములవారీగా అధికారులను నియమించామని అన్నారు. వారంతా ప్రభుత్వం నిర్ణయించిన గ్రామసభ విధి విధానాలను పాటించాలని ఆదేశించారు. అధికారులు అంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్ల కాగితం పై దరఖాస్తు ఇచ్చినా తీసుకోవాలని, దరఖాస్తులను రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాయత్ భాజ్ పేయి, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆర్టిజన్ల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

**సూర్య కరీంనగర్ టౌన్**




టీవీఏసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టుల్లోకి కన్వర్షన్ చేయాలని కోరుతూ సోమవారం కరీంనగర్‌లోని ఎస్ఈ కార్యాలయం ముందు శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ నాయకులు సదానందం మాట్లాడుతూ ఆర్టిజన్ల ఏకైక డిమాండ్ అయిన కన్వర్షన్ సాధన కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలపాలని, ఆర్టిజన్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వీలైనంత త్వరగా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యుత్ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, అసోసియేషన్ సంఘాల నాయకులు, ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న దీక్షలకు మద్దతు తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీవీఏసీ జేఏసీ కరీంనగర్ జిల్లా ఆర్టిజన్ నాయకులు శివ కృష్ణ, అమానుల్లా, రాష్ట్ర నాయకులు సదానందం, రగునాథ్ రెడ్డి, జీవన్, శ్రీనివాస్ నాయక్,సంతోష్, రహీమ్,చందర్ సింగ్, వేణు, పరుశురాం, రవి, శ్రీకాంత్, చంద్రశేఖర్ ఆర్టిజన్లు పాల్గొన్నారు.

## ఏకాగ్రతే ఉన్నత విద్యాభ్యాసానికి దోహదం

**- విద్యార్థులకు ప్రముఖ స్పీకర్ సాయిబాబు**

**సూర్య గంగాధర**



విద్యార్థులు ఎటువంటి ఆలోచనలు చేయకుండా ఏకాగ్రతతో చదివితే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు సాధ్యపడతాయని ప్రముఖ స్పీకర్ సాయిబాబు సూచించారు. గంగాధర మండలం గర్శకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో సోమవారం విద్యార్థులకు మెటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాభ్యాసం చేసే విద్యార్థులు మ్నొబైల్ ఫోన్ కు అడిక్టు కావడం వల్ల మంచి కన్న చెడు వ్యాపకాలే పెరుగుతాయని అన్నారు. స్మార్ట్ ఫోన్లు వినియ్నోగించే విద్యార్థుల మంచిని స్వీకరించి చెడును చూడకుండా వదిలేయాలని సూచించారు. పరీక్షలు దగ్గర పడుతున్న ఈ సమయంలో స్మార్ట్ ఫోన్లను పక్కన పెట్టి పుస్తక పఠనంపై దృష్టి సారించాలని అన్నారు. విద్యాభివృద్ధి దశలో చెడు వ్యసనాలు, అలవాట్లకు లోనుకాకుండా జాగ్రత్త పడితే భవిష్యత్తు బాగుపడుతుందనే విషయం విద్యార్థులు గ్రహించాలన్నారు. క్రమశిక్షణ, శ్రద్ధాసక్తులు చూపడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, తద్వారా ఆశించిన మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులు బోధించే అంశాలు, చెప్పే పాఠ్యంశాలు శ్రద్ధగా విని చదవడం వల్ల మేధాశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాడు శశికాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుంది

## - నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్‌లోని సాయి మహాలక్ష్మి గార్డెన్లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమ సన్నాక సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పై కాంగ్రెస్ ది కపట ప్రేమ అన్నారు. గత 75 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బాబా సాహెబ్ డా. భీమ్ రావు అంబేద్కర్ ను పలుమార్లు అగౌరవపరిచిందన్నారు. అంబేద్కర్ పై కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేక మనస్తత్వం కారణంగా భారతరత్న ఇవ్వలేదని, పాత పార్లమెంట్ హాల్లో కనీసం అంబేద్కర్ ఫోటోను పెట్టలేక పోయిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్కే ఉందని , రాజ్యాంగాన్ని కాలరాసి దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ దన్నారు. కాంగ్రెస్ విభజన ఎజెండాకు వ్యతిరేకంగా దేశాన్ని రక్షించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా బిజెపి ఎప్పుడు అంబేద్కర్ అడుగజాడల్లోనే నడుస్తుందన్నారు. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి బిజెపి కృషి చేసిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ



స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ , సబ్ కా ప్రయాస్ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా సామాజిక న్యాయం కోసం కృషి చేసేందుకు , శాశ్వత స్ఫూర్తిని రగిలించేందుకు అంబేద్కర్ జీవితానికి సంబంధించిన కీలక ప్రదేశాలను బిజెపి మోడీ ప్రభుత్వం పంచ తీర్థంగా మార్చిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం చూపిన బాటతోనే 370 ఆర్టికల్ రద్దు జరిగిందన్నారు. బిజెపి రిజర్వేషన్ లను పొడిగించిందని, అట్రాసిటీ చట్టాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. బిజెపి అంబేద్కర్. ను గౌరవిస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తుంటే కాంగ్రెస్ బిజెపి పై దుష్ప్రచారాన్ని ప్రారంభించిందని, రాజ్యాంగాన్ని మారుస్తుందని , రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యంగా బిజెపి శ్రేణులు కాంగ్రెస్ దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని , సంవిదాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పార్టీ నిర్దేశించిన మేరకు కార్యక్రమాలు విజయవంతంగా జరగాలన్నారు. ముఖ్యంగా షెడ్యూలు కులాలు, తెగలు , మేధావులు , స్త్రీలు, యువత వంటి వర్గాల్లో , కాలేజీలు, హాస్టల్లో ప్రచారం నిర్వహించాలని, రాజ్యాంగ ప్రతులు పంపిణీ చేయాలన్నారు. 26వ తేదీ రిపబ్లిక్ డే వేడుకల రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించడంతోపాటు, భారత రాజ్యాంగ విలువలు సూత్రాల గురించి ప్రజల్లో తగిన అవగాహన కల్పించి సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యురాలు బోడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజేంద్ర ప్రసాద్, కొమల ఆంజనేయులు, కన్నెబోయిన ఓదెలు ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వాసాల రమేష్ ,బీజేపీ స%శీ%విధన్ జిల్లా కో ఆర్డినేటర్ జాడి బాల్ రెడ్డి ,ఎడవెల్లి శశిధర్ రెడ్డి ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి ,ఎర్రవెల్లి సంపత్ రావు, జిల్లా అధికార ప్రతినిధి లు బొంతల కల్యాణ్ చంద్ర, అలివెలి సమ్మిరెడ్డి, దండు కొమురయ్య, పుప్పాల రఘు ,మండల అధ్యక్షులు , మాజీ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, సంవిధన్ మండల కో ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మాధక ద్రవ్యాల నిర్మూలనే జిల్లా పోలీసు లక్ష్యం

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణ పద్మనాయక ఫంక్షన్ హాల్లో విద్యా ర్థులకు పదవ తరగతి పరీక్షలపై, గంజాయి లాం టి మత్తు పదార్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేయడంతో పాటు విద్యార్థులకు వాలీబాల్స్ అందజేషి, తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో అధికారులతో కలసి సే నోటు డ్రగ్స్ కి సంబంధించిన పోస్టర్స్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి,మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని, మాధకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అందులో భాగంగా జిల్లాలో విద్యార్థులు,ఉపాధ్యాయుల భాగస్వామ్యం తో



యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలలో,కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నన్నా రు.ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సైనికుడిగా ఉంటూ జిలాల్లో గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.విద్యార్థిని, విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను చేరుకోవడానికి హార్డ్ వర్క్ యే ప్రధాన అస్త్రం అని, కష్టపడే తత్వమే విజయాల వారధికి చేరుస్తుంద న్నారు.ఎలాంటి పరిస్థితుల్లోనైనా తము ఎంచు కున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండ ఆత్మవిశ్వాసంతో క్రమశిక్ష ణతో,ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక సారి చేసిన తప్పును మళ్లీ చేయకుండ ఆతప్పుల నుండి నేర్చుకొని విజయాలు సాధించాలని,విద్యార్థులు ఎప్పుడు తమకు తామే పోటీ అనుకోవాలే తప్ప ఇతరులతో తమను తాము దేనిలోనూ పోల్చుకోవద్దని సూచించారు.పరీక్షలలో మార్కులు తక్కువ, మధ్యస్థంగా వచ్చిన ఎవరు బాధపడనవసరం లేదని,గొప్ప స్థాయికి వచ్చినా వారంతా అవ్యరేజ్ స్టూడెంట్స్ అన్న విషయాన్ని విద్యార్థులకు గుర్తు చేశారు.ప్రతి విద్యార్థి ఒత్తిడిని అధిగమించడానికి యోగ,మెడిటేషన్,బుక్స్ చదవడం లాంటివి అలవర్చుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,నార్కోటక్ బ్యూరో డిఎస్పీ ఉపేందర్,సి.ఐ కృష్ణ, సిబ్బంది, పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో చేపట్టబోయే సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జనవరి 21 నుండి 24 వరకు జగిత్యాల జిల్లాలోని మండలాలలో, మున్సిపల్ పరిధిలో వార్డు నందు గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల జాబితాను ఎంపిక చేస్తామన్నారు. ప్రజల నుంచి ఎలాంటి ఆక్షేపణలు తీసుకొనుటకు జగిత్యాల జిల్లాలో ని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్ ఆఫీసర్స్, తాసిల్దార్, ఎంపీడీవోస్, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్పెషల్ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. నేటి నుండి జరగబోయే గ్రామసభల నిర్వహించుటకు తీసుకోవాల్సిన మార్గదర్శకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిపిఓ డిఆర్డిఓ డీఎస్ఓ హౌసింగ్ అధికారులు పాల్గొనడం జరిగింది. ప్రజలు గ్రామ సభలలో పాల్గొని వారికి ఎలాంటి ఆక్షేపణలు ఉన్న



అర్జీలను సమర్పించుటకు కోరినారు. ఎవరికైనా లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నచో సంబంధిత పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తాసిల్దార్, టోల్ ఫ్రీ నెంబర్ కి9666234383 తెలియజేయుటకు కోరడం జరిగినది.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి...

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రజల నుండి స్వీకరించే దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి 202 అర్జీలు స్వీకరించారు. ఆయా దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాల ని అధికారులను ఆదేశించారు.

# గ్రీవెన్స్‌డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారం

## - పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బాధితుల సమస్యలు తక్షణ పరి ష్కారానికి చర్యలు తీసు కొవాలని, దానికోసం గ్రీవెన్స్‌డే నిర్వహి స్తున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య వేములవాడ**






వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. సోమవారం వెల్ది నరసింహ మూర్తి భాగవతార్ చే హరికథ, ఎమ్. సుబ్రహ్మణ్య శర్మచే హరికత, ఎస్. భారతిచే హరికత,నాగ రాణి భాగవతారిణిచే హరికత, శ్రీరాంభట్టర్, భాగవతార్ చే హరికత, పి. వినయకృష్ణచే వైలెన్ సోలో కచేరి, కె. నరహరి, హెచ్ సతీష్ చే సంగీత కచేరి నిర్వహించారు.

# పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ఇబ్రహీంపట్నం**



గోదురు గ్రామానికి చెందిన రెబ్బసి ఆశన్న (72) అనునతను గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ఇబ్రహీంపట్నం**



గోదురు గ్రామానికి చెందిన పిట్ల లింగన్న (41) అనునతను గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పకడ్బందీగా గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు

## - అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా ఘనంగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయం తో పని చేయాలని అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటు లో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతం గా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యే లా చూడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ SP భీమ్ రావ్, జగిత్యాల ఆర్,డి,వో మధు సూదన్, డి,ఆర్,డి,వో రఘు వరణ్, ఏ,వో హన్మంత రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో నేటి నుంచి గ్రామసభలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో నేటి నుంచి 23వ తేదీ వరకు పేర్కొన్న తేదీల్లో కేటాయించబడిన సమయంలో నాలుగు పథకాలకు సంబంధిం చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. 21న బుధవారం పేట్‌లో ఉద యం 09.00 గంటలకు, రాజాపూర్‌లో మధ్యా హ్నం 02.00 గంటలకు, పన్నూర్‌లో ఉదయం 09.00 గంటలకు, రత్నాపూర్ లో మధ్యాహ్నం 02.00 గంటలకు, సుందిళ్లలో ఉదయం 09.00 గంటలకు, 22వ తేదీన ఆదివారంపేట లో ఉదయం 09.00 గంటలకు, లద్నాపూర్, పెద్దంపేట లో మధ్యాహ్నం 02.00 గంటలకు, వెంకట్రావు పల్లి,కల్వచర్ల, ముస్త్యాలలో ఉదయం 09.00 గంట లకు, 23న బేగంపేట్ లో ఉదయం 09.00 గంటలకు, నాగేపల్లి లో, నవాబ్ పేటలో మధ్యాహ్నం 02.00 గంటలకు, లొంక కేసారం, జల్లారంలో ఉదయం 09.00 గంటలకు, చందనాపూర్‌లో మధ్యాహ్నం 02.00 గంటలకు గ్రామ సభలు జరుగుతాయని ఎంపీ డీఓ బద్రి శైలజ రాణి తెలిపారు.

**అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ**

**- తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**

తెలంగాణ రాష్ట్ర మంత్రి ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను నేటి నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలంలోని అగ్గి మల్ల, ఇబ్రాజపల్లి గ్రామాలలో జిల్లా పశుగానాభివృద్ధి సంస్థ, జిల్లా పశుసంవర్ధక శాఖ అద్వర్యంలో సోమవారం ఉచిత పశువైద్య గర్భకోశ వ్యాధి చుడి పరీక్షల శిబిరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అగ్గిమల్ల గ్రామం లో 120 కి పై బడిన పశువులకి వైద్యం చేయడం జరిగింది. ఇందులో 60కి పైగా గర్భకోశ వ్యాధులకి వైద్యం చేయడం, 30 పశు వులలో చుడి పరీక్షలు, 20 కి పైగా దూడలలో నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. అదేవిధంగా ఇబ్రాజపల్లి గ్రామం లో 70పశువులకి పైగా గర్భకోశ వ్యాధులకి వైద్యం చేయడం, 12 దూడలలో నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. రైతులకి సెక్స్ సోర్టెడ్ సెమెన్ పైన అవగా హనా కల్పించారు. ఈ సెమెన్ పశువులకి వేయిచడం ధ్వారా ఆడ దూడలు మాత్రమే పుడతాయి కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరన్నారు. గ్రామంలో అత్యధికంగా పాల ఉత్పత్తి చేసిన పశు వులుగాల రైతులకి మొదటి మరియు రెండవ బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశువైద్యధికారులు డా.తిరుపతి గౌడ్, డా. రవీందర్, గోపాల మిత్ర సూపెర్వైజర్ షాధుల్లా, గోపాలమిత్రలు రాంరెడ్డి, అంజయ్య, శ్రీకాంత్, రవీందర్, నరహరి పాల్గొన్నారు.

## పాత గూడూరులో ఎం ఆర్ పిఎస్ అధ్యక్షుడు ఏక గ్రీవం

**సూర్య ఎండపల్లి**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షులు మందకృష్ణ మాదిగ ఆదే శాల మేరకు గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం దిశ గా కృషి చేస్తూ,రాబోయే ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజ యవంతం చేయడమే లక్ష్యంగా సోమ వారం మండలంలోని పాత గూడూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమి టీని, జిల్లా కమిటీ సభ్యులు,మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమార స్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా బోయిని భూమేష్, ప్రధాన కార్యదర్శిగా గాలిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మహంకాళి స్వామి,అధికార ప్రతినిధిగా బోయిని మహేందర్, కోశాధికారిగా చిర్ర సూర్యం, ప్రచార కార్యదర్శి రేగుంట రాజేష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకో వడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను, గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- మండల ప్రత్యేక అధికారి ఎస్ ఎల్ మనోహర్**

**సూర్య పెగడపల్లి**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి ఎస్ఎల్ మనోహర్ పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల, నందగిరి,ఐతపల్లి,ఆరవెల్లి గ్రామాల్లో నిర్వ హిస్తున్న సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీలో భాగమైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, ఆహార భద్రత కార్డుల సర్వే తప్పులు లేకుండా నమోదు చేయాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించాలని, అవకతవ కలకు పాల్పడకుండా పారదర్శకంగా చేయాలని సర్వే సిబ్బందికి సూచిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి తహసీల్దార్ బి రవీందర్, ఎంపీఓ మహేందర్, సర్వేయర్ తనుజారాణి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు సర్వేను సక్రమంగా నిర్వహించాలి

**- అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య మల్యాల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు జారీ సర్వేను సక్రమంగా నిర్వహిం చాలని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత సిబ్బందికి సూచించారు సోమవారం మల్యాల మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో జరుగుతున్న సర్వేను పరిశీ లించి అధికారులను అడిగి తెలుసుకున్నారు అడిషనల్ కలెక్టర్ వెంట తాహసిల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, ఆర్ ఐ రాణి, ఎంపీఓ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

**సూర్య ఇబ్రహీంపట్నం**




ఇబ్రహీంపట్నం మండలంలో సోమ వారం ఎస్సై అనిల్ వాహనాల తనిఖీ చేపట్టారు. భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రైవేట్ వాహనాలను స్కూల్ బస్సులను తనిఖీ చేసి తగు పత్రాలు ఉన్నాయా లేవా అని తెలుసుకొని డ్రైవింగ్ లైసెన్సు వాహనాల పత్రాలను అందుకే చేసి ఒక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సైతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## లాన్ టెన్నిస్ పోటీలను ప్రారంభించిన సీపీ

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో పాల్గొనే పోలీసు క్రీడాకారుల ఎంపిక కోసం కాళేశ్వరం జోన్ స్థాయి లాన్ టెన్నిస్ పోటీలను సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో జరగగా ఈ పోటీలను ఇక్కడి పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ క్రీడల్లో ప్రతిభ కనబరి చిన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, ఎంత ప్రతిభ కనబరిచారు అనేదే ముఖ్యమని, క్రీడల ద్వారా శారీరక ధారుఢ్యం పెరగ డంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి కాలేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్, ఫిజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, జోన్ పరిధిలోని లాన్ టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై గత నెల 23వ తేదీన కొందరు వ్యక్తులు బడిలోకి చొరబడి విచక్షణారహితంగా మూక దాడికి పాల్పడిన ఘటనను ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఆ దాడిని నిరసిస్తూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పిఆర్టియుటిఎస్ కమాన్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.విజయకుమార్, మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మెరుగు రాజమౌళి, రాష్ట్ర, జిల్లా, మండల కార్య వర్గ సభ్యులు, సీనియర్ సభ్యులు రజనీ వందన, లక్ష్మీనారాయణ, సతీష్, రాజేశ్వరరావు, నఫీజులా ఖాన్, ఈశ్వరయ్య, నంబయ్య, రజిత కుమారి, సరళ, రేణుక తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్నటువంటి సిపెల్లి గంగమ్మ శతాధిక వృద్ధురాలు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆయన వెంట మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, వెంకటేష్, రవీందర్, ఆంజనేయులు, నరసయ్య, రసూల్, మహేష్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఎస్ఐ

**సూర్య గొల్లపల్లి**




రోడ్డు రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా గొల్లపల్లి ఎస్సై సిహెచ్ సతీష్ గొల్లపల్లి మండల పరిధిలో గల ప్రైవేట్ స్కూల్ బస్సులను సోమవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ప్రతి స్కూల్ బస్సులో ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనీ డ్రైవర్ గాని, క్లీనర్ గాని ఎట్టి పరిస్థితిలో తాగి డ్రైవింగ్ చేయొద్దన్నారు. స్కూల్ బస్సులకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్, ఆర్ సి, ఇన్సూరెన్స్ మిగతా అన్ని సర్టిఫికెట్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు, డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడికి పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ తండ్రి అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మరణించగా సోమ వారం బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పరామర్శిం చారు.

# ప్రతి విద్యార్థికి రూ. 25 మెనూ చార్జీలు చెల్లించాలి

## - ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు వెన్న మహేష్ డిమాండ్

**సూర్య జగిత్యాల**



మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి రూ. 25రూపాయలు మెను చార్జీలు చెల్లించాలని, ఇప్పుడు చెల్లీస్తున్న రేట్లతో వంట చేయలేమని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెన్న మహేష్ పేర్కొన్నారు. ఏఐటీయుసీ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన వర్కర్లతో కలిసి మహేష్ జగిత్యాల మండల విద్యాధికారికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా మహేష్ మాట్లాడుతూ మార్కెట్లో కోడిగుడ్డు ధర 8 రూపాయలుంటే ప్రభుత్వం 5 రూపాయలు చెల్లిస్తుందని ఒక్క కోడిగుడ్డుకు 3 రూపాయలు నష్టంతో మధ్యాహ్న భోజనం వర్కర్లు విద్యార్థులకు అందించలేరని, ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలన్నారు.మార్కెట్ ధరలకనుగుణంగా మెనూ చార్జీలు లేనందున రెండు కూరలతో భోజనం పెట్టలేరని ఆయన పేర్కొన్నారు. వంట కార్మికులను తొలగించకుండా జిఓ జారీ చేయడమే కాకుండా వంట కార్మికులకు ప్రభుత్వం ఇస్తామన్నా 10 వేతనం వెంటనే చెల్లించాలని మహేష్ డిమాండ్ చేశారు. వంట సందర్బంగా కార్మికులకు జరుగుతున్న ప్రమాదాల కోసం ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలన్నారు.గత 9నెలలుగా పెండింగులో ఉన్న కోడిగుడ్డు బిల్లులను వంట కార్మికులకు వెంటనే చెల్లించాలని మహేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం వంట కార్మికులు శారద, బీ.లక్ష్మి, మల్లేశ్వరి,కె. లక్ష్మి,జరిన, లత, రాధ, రజిత,జయశ్రీ, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దయ్యాల రాజశేఖర్ నియామకం

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ బీసీ సంక్షేమ సంగం బోయినపల్లి మండలం అధ్యక్షులుగా దయ్యాల రాజశేఖర్‌ను నియామక పత్రం జారీ. నా నియమకానికి సహకరించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి పటేల్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, వేములవాడ నియోజకవర్గం యువజన అధ్యక్షులు మొగిలి కరుణాకర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన దయ్యాల రాజశేఖర్.

## శ్రీ చైతన్య స్కూల్‌లో 'పోలీస్ అక్క' కార్యక్రమంపై అవగాహన

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు సోమవారం పోలీస్ అక్క' కార్యక్రమంపై హెడ్ కానిస్టేబుల్ బిలత అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలపై, చిన్న పిల్లలపై జరిగే నేరాలను నిర్మూలించేందుకు పోలీస్ అక్క కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆపద సమయల్లో పోలీస్ అక్కను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తుక్కుగూడ హెచ్ఎం రాములపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

**- పాఠశాలల్లో టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన**

**సూర్య. ఇల్లంతకుంట**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబలి రాములుపై దాడి చేసిన దుండగు లను వెంటనే శిక్షించాలని మండలంలోని అన్నీ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయుల బృందం డిమాండ్ చేశారు. పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసిన ఇంతవరకు దుండగుల ను అరెస్టు చేయలేదని ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చెప్పాట్టారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాల ల్లో పని చేస్తున్న టీచర్లు 20న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకా వాలని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు పిలుపు మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేశామని బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ తెలిపారు.

## రోడ్డు భద్రత అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమే

**- సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి**

**సూర్య. ఇల్లంతకుంట**




ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతపై అవగాహన కల్గి వుండాల్సిన అవసరం వుందని, అందుకనే వారోత్సవాలు నిర్వహిస్తుందని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి అన్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు సోమవారం ఇల్లంతకుంట ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేరళ మోడల్ స్కూల్ విద్యార్థులతో వివేకానంద చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం డ్రైవింగ్ చేయాలని,అతి వేగంగా వెళ్లోద్దని, మద్యం సేవించి వాహనం నడపకూడదని,మైనర్లకు బైకులు ఇవ్వకూడదు అని,ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండవలెను అని అవగాహన కల్పించాలానే ఉద్దేశ్యం తో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ,కేరళ మోడల్ స్కూళ్ల విద్యార్థులు, స్కూల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి రామగిరి మండల అధ్యక్షుడిగా కొండు లక్ష్మణ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వంలో భాగంగా జాతీయ,రాష్ట్ర పార్టీ సూచన మేరకు ఈరోజు పెద్దపల్లి జిల్లాలోని మంథని అసెంబ్లీ నియోజకవర్గంలోని రామగిరి మండలం అధ్యక్షులుగా కొండు లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గా తొట్ల రాజును నియమిస్తూ రాష్ట్ర పార్టీ ఉత్త ర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి, బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్నగారి భూమన్నకి, రామగిరి మండల ఎన్నికల అధికారి మచ్చగిరి రాముకి, బూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రామగిరి మండలంలో, మంథని నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలోపే తానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు అన్నిటినీ ప్రజల్లోకి తీసుకువెళ్తామని, మండల బిజెపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపుతామని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి పార్టీ ఒక కింగ్ మేకర్‌గా తయారవుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ఎస్అండ్ పిసి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా సెక్యూరిటీ సిబ్బంది ఆవుల శివ ప్రతాప్ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం దశ దిన కర్మ సందర్భంగా ఎస్ అండ్ పిసి సిబ్బంది రూ.1.35 లక్షలు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది రూ. 30 వేలు కలుపుకుని మొత్తం రూ.1.65 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, ఫిట్ సెక్రటరీ లు గోపతి రమేష్,శ్రీనివాసరాజు, జమేదార్ అర్జున్, ఓదన్న, బాలరాజు, డి.తిరుపతి, ఏం.రమేష్, బి.సదానందం, బి.శంకర్, రమణారెడ్డి, ఎస్.కుమార స్వామి, అన్వర్ పాషా, ఆంజనేయులు, రాజ స్వామి, తాటికొండ శ్రీనివాస్, కె.రాజు, మసూద్ అలీ, ఏ.శంకరయ్య, కె.తిరుపతి, దగ్గుల శ్రీనివాస్, బి.నాగరాజు, ప్రైవేట్ సూపర్వైజర్ కలవేన సదానందం, ఇతర సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సభలతో ప్రభుత్వ పథకాల దరఖాస్తుల స్వీకరణ

**- మున్సిపల్ కమిషనర్ అన్వేష్**

**సూర్య వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని వార్డులో జనవరి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల అమలు కొరకు వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డు ప్రజల నుండి కొత్త రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డుల మార్పులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తులను ప్రజల నుండి స్వేరకరించనున్నట్లు తెలిపారు. వార్డుసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతు రుణమాఫీ కాలేదని రైతుల నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని సెంటినరీ కాలనీ కెడిసిసి బ్యాంక్ ముందు సోమవారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొదటి, ఆఖరి లిస్ట్ వరకు రుణమాఫీ అయిందని పేర్లు ప్రకటించిన తమ చేతికి రూపాయి అందలేదని నిరసన వ్యక్తం చేశారు. బ్యాంకు పరిధిలో 50 మందికి పైగా రైతులకు రుణమాఫీ కాలేదని రైతులు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా 4వ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




ఎస్ఎఫ్ఐ జిల్లా నాలుగవ మహాసభ కరపత్రాన్ని సోమవారం పెద్దపెల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ నాయకులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఫిబ్రవరి 7, 8 తేదీలలో గోదావరిఖని ప్రాంతంలో జిల్లా నాలుగో మహాసభలు నిర్వహించినట్లు ఈ సందర్భంగా ప్రశాంత్ తెలిపారు.ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులు, పాలక వర్గాలు అవలంభిస్తున్న విధానాలపై రెండు రోజుల పాటు చర్చించి మహాసభ వేదికగా భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలియజేశారు. విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్స్, రీయంబర్స్మెంట్ గురుకుల విద్యార్థుల సమస్యల పరిష్కారం తదితర సమస్యల పరిష్కారం కోసం చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభ విజయవంతం కోసం సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ప్రశాంత్ కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్నకొండ ఆదిత్య, అంబాల శశాంక్, అశ్వంత్, రాజ్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**- ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్జీ-3, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల తో పాటు, నూతనంగా విధుల్లో చేరిన 18 మంది జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జె.యం.ఈ.టి)లకు గత 12 రోజుల పాటు సెంటినరీ కాలనీ ఎం.వి.టి.సి. నందు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రత తో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి సూపర్ వైజర్లు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణా తరగతులలో భాగంగా మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ మేనేజర్ ఎ.శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు ఏం.వీరన్న, నాగెల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మహా ప్రదర్శనకు బీసీలుగా మద్దతిద్దాం

## - బీసీ నేత దరువు అంజన్న

**సూర్య జగిత్యాల అర్బన్**



మాదిగల మహా ప్రదర్శనకు బీసీలుగా మద్దతిద్దాం అని బీసీ నేత దరువు అంజన్న పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట మాదిగ సంఘ భవన్‌లో సోమవారం పాత్రికే యుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీసీ కవులు కళాకారులు మేధా వుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న హాజరై మాట్లాడుతూ దేశ మూలవాసులైన మాదిగలు వెనుకబడ్డ మాట వాస్తవమని, వారి బతుకుల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో 1994 లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మొదలైన దండోరా ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదన్నారు.ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ జరగవల సిందే అని చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగవలసిందని చెప్పినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటికీ అమలు చేయాలేదని అందుకే ఫిబ్రవరి ఏడవ తారీఖున హైదరాబాద్ మహానగరంలో మందకృష్ణ మాదిగ జరప తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహాప్రదర్శనకు బీసీలుగా తరలిరావాలని బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,బొనగిరి కిషన్, సీనియర్ నాయకులు బాలే శంకర్,రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారా యణ, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ఎమ్మార్పీ ఎస్ ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్ నియోజకవర్గ ఇన్చార్జి నక్క సతీష్, కో ఇన్చార్జి పొందేటి సునీల్, పట్టణ అధ్యక్షులు బొల్లరపు దివాకర్, రూరల్ మండల అధ్యక్షులు దాసరి సతీష్ ,అర్బన్ మండల అధ్యక్షులు బాపురపు గంగారాం, గౌరవ అధ్యక్షులు,సంగేపు ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటు

**సూర్య మల్యాల**



ప్రజల సమస్యలపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ప్రశ్నిస్తే వారి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటు అని బిఆర్ ఎస్ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండలనాయకులు పాత్రికేయుల సమా వేశంలో వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బి ఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో కాంగ్రెస్ నాయకులు విమర్శించితే వారి ఇంటిపై దాడి చేశామా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రైతు భరోసా ఆడబిడ్డలకు తులం బంగారం 4000 పెన్షన్ పథకాలపై ప్రశ్నిస్తే చొప్ప దండి మాజీఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం సరికాదని అన్నారు. ఇకపై ఇలాంటి దాడులు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, పోతారం సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పోతురాజు శ్రీనివాస్, ఎండి అజార్, బెజ్జంకి చిన్న, దుర్గయ్య, పూడూరు చందు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న మల్యాల సతీష్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన మల్యాల సతీష్ కుమార్ సావిత్రి బాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్నారు. సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారిచే మహనీయురాలు సావిత్రి బాయిపూలే జయంతి ఆర్గనైజేషన్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగా లలో సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డులు అందజేసి సత్కరిం చారు. అందులో భాగంగా కళాకారుడిగా, జర్నలిస్టుగా సమాజానికి సేవలు అందిస్తున్న మల్యాల సతీష్ కుమార్ కు జాతీయ ఐకాన్ అవార్డు అంద జేశారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి, సంఘ సంస్కర్త, మహనీయురాలు సావిత్రిబాయి పూలే పేరిట అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తన సేవలు గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజనమ్మ, ఆర్గనైజేషన్ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల కు చెందిన పలువురు సతీష్‌ని అభినందించారు.

## శివదీక్ష అన్నదాన సత్రంకు రూ.1,01,116 విరాళం

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని శివదీక్ష అన్నదాన సత్రం ను సోమవారం హన్మ కొండ వాగ్దేవి కళాశాలల అధినేత దేవేందర్ రెడ్డి దంపతులు సందర్శించా రు.ఈ సందర్భంగా సత్రంలో శాశ్వత అన్నదానం కొరకు రూ. 1,01, 116/- భారీ విరాళం అందజేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, మండలానికి సంబంధించిన 2,603,016/- ఇరవై ఆరు లక్షల మూడు వేల పదహారు రూపాయల విలువగల 26 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులతో పాటుకోరుట్ల పట్టణ, కోరుట్ల మండలానికి సంబంధించిన 455,000/- నాలుగు లక్షల యాభై ఐదువేల రూపయాల విలువగల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు చీటీ వెంకట్రావు, దారిశెట్టి రాజేష్, కాశిరెడ్డి మోహన్ రెడ్డి, వనతడుపుల అంజయ్య,పేర్ల సత్యం, ఫయిం తదితరులు పాల్గొన్నారు.

## కశ్మీరీ పండిట్లకు ఘన నివాళులు

**సూర్య జగిత్యాల**



ఉగ్రవాదుల చేతులో 24 మంది కాశ్మీరి పండిట్లను అత్యంత కిరాకతంగా చంపిన ఘటన నేటికీ 23 సంవత్సరాలు గడిచిన సంద ర్భంగా ఊచకోత లో మరణించిన పండిట్లకు భారత్ సురక్ష సమితి నాయ కులు సోమవారం జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్థ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నడిమార్గ్ గ్రామం లో సైనిక దుస్తుల్లో వచ్చిన లష్కరే తొయిబాకు చెందిన ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. 24మంది కశ్మీరీ పండిట్లను విచక్షణారహి తంగా తుపాకీతో కాల్చిచంపారు. కశ్మీరీ పండిట్లను ఇళ్ల నుంచి బయటకు లాక్కొచ్చి వరుసగా నిలబెట్టి ఉగ్రవాదులు కిరాతంగా కాల్చిచంపారు. కశ్మీర్ లో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చొరవ వల్ల ఈరోజు ప్రశాంత వాతావరణం నెలకొంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లి కాశీ నాదం, సింగం గంగాధర్, నారేందుల శ్రీనివాస్, వేముల దేవరాజం, చట్ల గంగాధర్, గధసు భూమ య్య, బండారి మల్లికార్జున్, తునికి అంజయ్య, ఎడమల వెంకట్ రెడ్డి, భోగ దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డి ఏ లు విడుదల చేసి పి ఆర్ సి ని కూడా అమలు చేయాలి

**సూర్య, గంగాధర**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇవ్వాల్సిన నాలుగు విడతల డిఏలు వెంటనే విడుదల చేసి పి ఆర్ సి ని కూడా అమలు చేయాలని డి.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి సముద్రాల అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు. డిటిఎఫ్ గంగాధర మండల శాఖ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన విధం గానే ఈ ప్రభుత్వం కూడా నాలుగు డిఏలు పెండింగ్లో ఉంచడం సరికాదని, కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు డిఏలు విడుదల చేసిన విధంగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులు సరిగాలేవనే కారణంతో సంక్షేమ పథకాల అమలులో పాల్గొనే ఉద్యోగ వర్గాలకు పెరుగుతున్న ధరలకనుగుణంగా పెంచే నాలుగు విడతల కరువుభత్యం పెండింగ్లో ఉంచడం సరికాదన్నారు వెంటనే విడుదల చేయాలన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్, పెద్ద చెరువు వద్ద గల రెండు హిందూ స్మశాన వాటికల్లో ముండ్ల పొదలు పేరుకుపోయాయి, నీటి సౌకర్యం బాత్రూం వసతులు లేవు, లైటింగ్ వ్యవస్థ లేక పట్టణం సంబదిం చిన వారు ఏవరైనా మరణిస్తే వారి అంతిమయాత్రలో పాల్గొన్న. పట్టణ ప్రజలు పైన తెలిపిన వసతులు లేక చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. కావున దయచేసి పైన తెలిపిన వసతులు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని మరియు 2 వైకుంఠరథలు కుడా మున్సిపల్ తరపున సమకూర్చాలని ఈరోజు కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదరు సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కు మరియు మున్సిపల్ కమిషనర్ స్పందన గార్లకు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదరు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.




## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**సూర్య, హుజురాబాద్**

హెచ్ఎం రాములు పై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం జిల్లా తుక్కగూడా మండలం జెడ్పిఎస్ఎస్ హెచ్ఎం రాములు పైన దాడి చేసిన దుండగులను శిక్షించాలని, ఈ సంఘటనకు ప్రేరేపించిన దోషుల మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వారన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం శోచనీయమని, మరోసారి ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులం ఒక్కటై ఉద్యమిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, ఎస్. చక్రధర్, అల్లి శ్రీనివాస్, కనకం వెంకటస్వామి, డి. సదానందం, ఆర్. భాస్కర్, ఎం. రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర నాయకులు మ్యాక రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకులపై కేసు నమోదు చేయాలి

**సూర్య, హుజురాబాద్**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు నాయకులు పసుల రామ్మూర్తి, జూపాక సుధాకర్ లపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని ప్రజాసంఘాలు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అన్నారు. సోమవారం వారు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగల కోసం, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కోసం కృషి చేస్తున్న మంద కృష్ణ పై మాల మహానాడు నాయకులు విమర్శలు చేయడం వారి అవివేకంనకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి కి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తున్న మందకృష్ణ పై మాల మహానాడు నాయకులు తమ తీరును మార్చుకోకపోతే పీడిత వర్గాల సమాజం చేతుల్లో మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం, రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, మొలుగూరి ప్రభాకర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకుడు కలవల మల్లయ్య, అడ్వకేట్ కలకోటి శ్రావణ్, బొడ్డు సంజీవ్, మొలుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 26న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్రభుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్ధిదారులు సద్వినియోగ పరుచుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా జారికాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతా యని, ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు జరుగుతాయని అన్నారు. హుజురా బాద్, జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది వరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి, వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచిం చారు. నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.